


# కరపత్రం

SINCE 2014

గురువారం ఏప్రిల్ 17 2025 | సంపుటి :0 | సంచిక :185 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# భూభారతి రూల్స్ రిలీజ్..

# భూధార్ కార్డు,

## పట్టాదారు పాస్ బుక్ జారీ ఇలా..

- భూమి రికార్డుల్లో మార్పులు చేయకుండా ప్రస్తుత సమస్యల పరిష్కారం
- భూసంబంధిత సమస్యల పరిష్కారానికి స్పష్టమైన గైడ్‌లైన్స్ విడుదల.
- రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ విడుదల చేసిన




భూరికార్డుల్లో ఎలాంటి మార్పులు చేయకుండా, ప్రస్తుతమున్న సమస్యలను పరిష్కరించడంపైనే దృష్టి కేంద్రీకరిస్తూ భూభారతి రూల్స్‌ను ప్రభుత్వం రిలీజ్ చేసింది. భూసమస్యలకు ఎక్కడ? ఎలా? ఏ స్థాయిలో పరిష్కారం చూపించాలో గైడ్‌లైన్స్‌లో స్పష్టంగా పేర్కొన్నది. ఈ మేరకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ భూభారతి అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను మంగళవారం విడుదల చేశారు.

### ఇతర మ్యుటేషన్‌లు

కోర్టు ఆర్డర్, లోక్ అదాలత్ అవార్డు, రెవెన్యూ కోర్టు ఆర్డర్, ప్రభుత్వ అసైన్‌మెంట్, భూదాన్, ఇనామ్ రద్దు, ప్రొటెక్టెడ్ టెనెంట్ సర్టిఫికేట్, ల్యాండ్ అక్విజిషన్ కాంపెన్సేషన్ వంటి ఇతర మార్గాల ద్వారా హక్కులు పొందినవారు ఆర్‌డీవోకు దరఖాస్తు చేయవచ్చు. ఆధారాలతో అఫిడవిట్, సర్వే మ్యాప్ (కమిషనర్ నోటిఫై చేసిన తేదీ నుంచి) సమర్పించాలి.
ఆర్‌డీవో నోటీసు జారీ చేసి, 7 రోజుల్లో ఆధారాలు స్వీకరిస్తారు. విచారణ తర్వాత 30 రోజుల్లో స్పీకింగ్ ఆర్డర్ జారీ చేస్తారు.
మ్యుటేషన్ ఆమోదమైతే, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో మార్పులు చేసి పాస్‌బుక్ జారీ చేస్తారు.

### భూధార్ కార్డు

రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఎంట్రీ ఉన్నవారికి వివాదాలు లేనట్లు నిర్ధారిస్తే తహసీల్దార్ తాత్కాలిక భూధార్ కార్డు జారీ చేస్తారు. కమిషనర్ నోటిఫై చేసిన తేదీ నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ లాంగిట్యూడ్, లాటిట్యూడ్‌లతో భూమి సరిహద్దులను ఖరారు చేస్తారు. ప్రభుత్వ సర్వేయర్ దీన్ని ధ్రువీకరిస్తే, భూమికి యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ (భూధార్) ఇస్తారు. ఆ తర్వాత పర్మనెంట్ భూధార్ కార్డు జారీ చేస్తారు.

### పట్టాదార్ పాస్‌బుక్ జారీ

పాస్‌బుక్ కోసం భూభారతి పోర్టల్‌లో తహసీల్దార్‌కు దరఖాస్తు చేయవచ్చు. తహసీల్దార్ రికార్డ్ ఆఫ్ రైట్స్‌ను పరిశీలించి, ధ్రువీకరణ తర్వాత పాస్‌బుక్ జారీ చేస్తారు.
తహసీల్దార్ స్వయంగా కూడా రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఉన్నవారికి పాస్‌బుక్‌లు జారీ చేయవచ్చు.
పాస్‌బుక్‌లో తప్పులు ఉంటే, దరఖాస్తు చేసుకోవచ్చు. తహసీల్దార్ రికార్డులతో సరిపోల్చి సవరణలు చేస్తారు.

### సర్టిఫైడ్ కాపీలు

రికార్డ్ ఆఫ్ రైట్స్, ఇతర పబ్లిక్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీల కోసం భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు చేయవచ్చు.
తహసీల్దార్ డిజిటల్ సంతకంతో కాపీలను జారీ చేస్తారు. ఇవి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ -2023, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం- 2000 ప్రకారం చెల్లుతాయి.

# తెలంగాణలో

## ఈదురుగాలులతో వానలు..

### 15 జిల్లాలకు అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



2లో

## స్కూల్‌లో విష ప్రయోగం..

## విద్యార్థులకు తప్పిన పెనుముప్పు

- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురిలోని పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. సిబ్బంది అప్రమత్తతతో 30 మంది విద్యార్థులకు పెను ముప్పు తప్పింది.



2లో

## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు

## తీర్పును ఆహ్వానించిన కేటీఆర్

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూములపైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ పార్టీ హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతుందని కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అందరూ స్వాగతించాలని కోరారు.



2లో

## కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు : హరీశ్‌రావు

- కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు
- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

2లో



## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..

## సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



2లో

## వక్ఫ్ చట్టం పిటిషన్లపై

## సుప్రీంలో విచారణ



2లో

## అలాంటి వార్తలు నమ్మకండి..

### సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోం: ఢిల్లీ మంత్రి



2లో

# చికుబుకు రైలుకు 172 ఏళ్లు.. మూడు ఇంజిన్లతో తొలిరైలు!



1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి ఠాణెకు ప్రయాణంతో సేవలు మొదలుపెట్టిన భారతీయ రైల్వే 172 ఏళ్లు పూర్తి చేసుకుంది. : దేశంలో నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు సేవలందిస్తోన్న భారతీయ రైల్వే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టింది. 1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి ఠాణెకు మొదలైన ఈ రైలు దేశంలో తొలిసారి ప్యాసింజర్ రైలుగా చరిత్రలో నిలిచిపోయింది. నేటితో 172 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో వీటి ప్రారంభం గురించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తొలిరైలు మూడు ఇంజిన్లతో బయలుదేరిన విషయాన్ని గుర్తుచేశారు.

**భాషకు మతం లేదు.. పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

“172 సంవత్సరాల క్రితం, 1853 ఏప్రిల్ 16న మూడు ఇంజిన్లతో కూడిన తొలి రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. ఆ రోజు ముంబయిలో చరిత్రాత్మకమైంది. ఆ రోజు అక్కడ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మధ్యాహ్నం 3.35గంటలకు 14 కోచ్‌లతో కూడిన రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. 21 తుపాకీలతో సెల్యూట్ చేశారు. ఆహ్వానం ఉన్న 400 మంది అందులో ప్రయాణించారు. సింధ్, సుల్తాన్, సాహెబ్ పేర్లు కలిగిన మూడు ఇంజిన్లతో రైలు ప్రారంభమైంది. 34 కి.మీ దూరాన్ని 1 గంట 15నిమిషాల్లో చేరుకుంది. అప్పటి నుంచి భారతీయ రైల్వే సేవలు అందిస్తూనే ఉంది” అని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తొలి రైలు వెళ్తున్న చిత్రంతోపాటు ఇటీవల దేశంలో నిర్మించిన మూడు అద్భుత రైల్వే వంతెనల ఫొటోలను ఆయన పోస్టు చేశారు.

# నాడు ఆర్టికల్ 370 రద్దుకు మద్దతిచ్చిన ఫరూక్ అబ్దుల్లా: ‘రా’ చీఫ్ సంచలన ఆరోపణలు



దిల్లీ: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై గతంలో తన స్వరం వినిపించిన నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాపై మాజీ రా చీఫ్ ఏఎస్ దౌలత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ రద్దుకు వ్యతిరేకంగా పోరాడినా లోలోపల మాత్రం ఆయన కేంద్రానికి మద్దతుగా ఉండేవారని ఆరోపించారు. ‘ద చీఫ్ మినిస్టర్ అండ్ ద స్పై’ పేరుతో విడుదలైన పుస్తకంలో దౌలత్ ఈ విషయాలు వెల్లడించారు.

“బహిరంగ సభల్లో, మీడియా సమావేశాల్లో ఫరూక్ అబ్దుల్లా.. మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించేవారు. కానీ, లోపల మాత్రం ఆయన కేంద్రానికి మద్దతుగా ఉండేవారు. ఎన్నోసార్లు మోదీ సర్కార్ చర్యలపై సానుకూలంగా స్పందించారు. ఆర్టికల్ 370 రద్దు ప్రతిపాదన వచ్చిన సమయంలో వ్యక్తిగతంగా ఫరూక్ అబ్దుల్లా నాతో మాట్లాడారు. ఈ బిల్లుకు మద్దతు తెలపడంలో తప్పేంటి..? దీనిపై మనమెందుకు విశ్వాసం ఉంచకూడదు..? అని అన్నారు” ఈ విషయాన్ని దౌలత్ పుస్తకంలో పేర్కొన్నారు.

**భాషకు మతం లేదు.. పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు**

“ఈ బిల్లు ఆమోదానికి ముందు ఫరూక్ అబ్దుల్లా ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లా (ప్రస్తుత సీఎం) దిల్లీలోని ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. అయితే.. ఈ విషయాన్ని చివరివరకు రహస్యంగా ఉంచారు. అసలు అక్కడ ఏం జరిగిందో ఎవరికీ తెలియదు. ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందిన తర్వాత కొన్ని నెలల పాటు అబ్దుల్లా బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. బయటకొచ్చిన తర్వాత తాను ఏం మాట్లాడినా పార్లమెంట్‌లోనేనని అన్నారు” అని కీలక విషయాలను ప్రస్తావించారు. దౌలత్ తన పుస్తకంలో వెల్లడించిన అంశాలపై నేషనల్ కాన్ఫరెన్స్ తీవ్రంగా స్పందించింది.

**దౌలత్ చెప్పినవి నిజాలే..**

తన పుస్తకాన్ని సంచలనంగా మార్చేందుకు దౌలత్ చేస్తున్న ప్రయత్నమని నేషనల్ కాన్ఫరెన్స్ విమర్శించింది. అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడింది. మరోవైపు, జమ్మూకశ్మీర్‌లోని ప్రతిపక్షాలు ఫరూక్ అబ్దుల్లాపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాయి. దౌలత్ చెప్పిన విషయాలన్నీ వాస్తవాలేనని.. మాజీ సీఎంకు ఆయన సన్నిహితుడని పేర్కొన్నాయి. ఫరూక్ విషయాలన్నీ ఆయనకు బాగా తెలుసని అన్నాయి. దౌలత్ పుస్తకంలో ప్రస్తావించిన ఈ విషయాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# అలాంటి వార్తలు నమ్మకండి..

## సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోం: దిల్లీ మంత్రి

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ లో సీఎన్‌జీ ఆటో రిక్షాల ను ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలపై దిల్లీ రవాణా శాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ స్పందించారు. సీఎన్‌జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.పౌరులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించే దిశగా దిల్లీ ప్రభుత్వం పనిచేస్తోందని.. సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోమని మంత్రి తెలిపారు. ఇలాంటి వార్తలు పూర్తిగా సత్యదూరమని పేర్కొన్నారు. దిల్లీలో ఎలాంటి ఆటోరిక్షాలను తాము నిలిపివేయబోమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దిల్లీలో కొత్త ఎలక్ట్రిక్ వాహన విధానం ముసాయిదా దశలో ఉంది. ఈ నేపథ్యంలో త్వరలో సీఎన్‌జీ ఆటోలపై బ్యాన్ విధిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దీంతో వీటిపై రవాణా శాఖ మంత్రి స్పందించాల్సి వచ్చింది. ఇవన్నీ ఊహాగానాలేనని.. అలాంటి కథనాలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు.

కెనడా, అమెరికా,యూకేకు తగ్గిన భారతీయ విద్యార్థులు.. ఎందుకంటే..?

త్వరలో తీసుకురానున్న ఈవీ పాలసీ పై దిల్లీ మంత్రివర్గం మంగళవారం సుదీర్ఘంగా చర్చించింది. కొత్త పాలసీ ఖరారయ్యేవరకూ పాత విధానాలు అమలులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.

# వక్ఫ్ చట్టం పిటిషన్లపై సుప్రీంలో విచారణ

మొదటిపేజీ తరువాయి

వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది.

పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు లో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.

చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ తెలిపారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని.. దాని ప్రకారం ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ చెప్పారు. అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. 1996 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా చూస్తూ ఊరుకోబోమన్నారు.

రూ.10వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని సీఈసీ నివేదికలో చెప్పిందని అమికస్ క్యూరీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములను మార్టిగేజ్ చేశారా.. అమ్ముకున్నారా? అనేది తమకు అనవసరమని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. చెట్లు కొట్టివేసే ముందు అనుమతి ఉందా? లేదా? అనేది మాత్రమే ముఖ్యమని చెప్పారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి.. ఆ తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి తదితర వివరాలను అభిషేక్ మను సింఘ్వీ వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది.

# తెలంగాణలో ఈదురుగాలులతో వానలు..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది.

గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు.

అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్‌ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# స్కూల్‌లో విష ప్రయోగం.. విద్యార్థులకు తప్పిన పెనుముప్పు

మొదటిపేజీ తరువాయి

ఇచ్చోడ: స్కూల్‌లో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంకులో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా చల్లారు. సిబ్బంది అప్రమత్తతతో స్కూల్‌లోని 30 మంది విద్యార్థులకు పెను ముప్పు తప్పింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం, ఆదివారం సెలవులు రావడంతో సిబ్బంది పాఠశాలలో వంట గదికి తాళం వేసి వెళ్లారు. సోమవారం ఉదయం వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో చెడు వాసన, నురగలు వచ్చాయి. అప్రమత్తమైన సిబ్బంది చుట్టూ చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. తాగు నీటి ట్యాంకులోనూ దాన్ని కలిపినట్లు వారు గుర్తించారు. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై పాఠశాల హెచ్‌ఎం ప్రతిభ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై తిరుపతి నీటి నమూనాలను సేకరించారు. ధర్మపురికి చెందిన ఒక వ్యక్తికి దీనితో సంబంధం ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. విషప్రయోగం ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానించిన కేటీఆర్



మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయం. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇది. సుప్రీం కోర్టు ఉత్తర్వులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతం ఇస్తాయని కేటీఆర్ తెలిపారు.గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు కేటీఆర్.

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా బీఆర్‌ఎస్ పార్టీ స్వాగతిస్తున్నది. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ ప్రభుత్వ వ్యవహారంలో.. ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ మా పార్టీ వాదనను బలపరుస్తున్నది. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను కేటీఆర్ పునరుద్ఘాటించారు.అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని కేటీఆర్ విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి, పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని, పర్యావరణ విధ్వంసం ఆపాలని కేటీఆర్ కోరారు.

# అమిత్ షాను ప్రధాని మోదీ నియంత్రించాలి: మమత



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టం-2025కి వ్యతిరేకంగా బెంగాల్‌లో జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారడంలో ఆయన హస్తం ఉందని ఆరోపించారు. ఇది ఒక పద్ధతి ప్రకారం జరిగిన హింస అని.. ఇందుకోసం అమిత్ షా, బీఎస్‌ఎఫ్ (%దీూఖీ%) కలిసి కుట్రపూరితంగా బంగ్లాదేశీయులను రాష్ట్రంలోని వదిలారని వ్యాఖ్యానించారు. దర్యాప్తు సంస్థలను అస్త్రంగా చేసుకుని ప్రతిపక్ష నేతలను భయపెట్టాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. సొంత రాజకీయ అజెండాను నెరవేర్చుకోవడానికి దేశానికి హాని చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ.. అమిత్‌షాను నియంత్రించాలని అన్నారు.

ముర్షిదాబాద్ అల్లర్ల వెనుక సరిహద్దు అవతల నుంచి వచ్చిన వ్యక్తుల పాత్ర ఉందని నిఘా వర్గాలు తమకు తెలిపాయని మమత పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లోని ఘర్షణలకు సంబంధించిన దృశ్యాలను బెంగాల్‌లో జరుగుతున్నట్లు చెబుతూ సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీదీ ఆరోపించారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తమ పార్టీ ముందంజలో ఉందని అన్నారు. ఈ విషయంపై ప్రజలు శాంతియుత నిరసనలు చేపట్టాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రధానిని కోరారు. హింసాకాండలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల నష్ట పరిహారం ఇస్తామని మమత ఈ సందర్భంగా ప్రకటించారు. ఘర్షణల్లో బీఎస్‌ఎఫ్ పాత్రపై దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

**వక్ఫ్ చట్టానికి మద్దతుగా సుప్రీంకు 6 భాజపా పాలిత రాష్ట్రాలు**

వక్ఫ్ (సవరణ) చట్టానికి (%ఔనట చాష్%) వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హూగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసం చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా నిరసన కారులను పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ ఇప్పటికే పదుల సంఖ్యలో పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది.

# త్వరలో రాజకీయాల్లోకి వస్తా

- గాంధీ కుటుంబ అల్లుడు రాబర్ట్ వాద్రా ప్రకటన

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

రాబర్ట్ వాద్రా గత రెండు రోజులుగా ఈడీ విచారణకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. త్వరలో తాను రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు. ప్రజలు తమతో ఉన్నారని, వారి కోసం రాజకీయాల్లోకి వస్తానన్నారు. మనీ లాండరింగ్ కేసులో హర్యానా ప్రభుత్వం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని, ఈడీ ప్రస్తుతం అడుగుతున్న ప్రశ్నలకు తాను 2019లోనే జవాబు ఇచ్చానని, కానీ మళ్లీ అవే ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో తెలియట్లేదన్నారు.

**రాబర్ట్ వాద్రా ప్రకటన పట్ల రాజకీయ పార్టీల స్పందన కూడా వినిపిస్తున్నది.**

- రాబర్ట్ వాద్రా రాజకీయాల్లో లేనిదెప్పుడు

అసలు రాబర్ట్ వాద్రా రాజకీయాల్లో లేనిదెప్పుడు అని మల్కాజ్ గిరి బిజెపి నాయకుడు గాజతో అశోక్ గౌడ్ అన్నారు. రాబర్ట్ వాద్రా ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవకున్నా, పరోక్ష రాజకీయాల్లో ఉన్నవాడే అని, రాజ్యాంగేతర శక్తిగా చక్రం తిప్పుతున్నవాడే అని అశోక్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో జరిగిన భూకుంభకోణాలపైనే ఇప్పుడు ఈ.డి విచారణ జరుగుతున్నదన్నారు. గాంధీల మొత్తం కుటుంబం ఇలా రాజకీయాల్లోకి రావాలని, వీలైతే ప్రియాంకా రాబర్ట్ వాద్రా కుమారుణ్ణి కూడా రాజకీయ రంగ ప్రవేశం చేయించాలని, పుట్టబోయే గాంధీ వాద్రా కుటుంబాల



ప్రతి శిశువు కూడా రాజకీయాల్లోకి వచ్చే స్వేచ్ఛ ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే ఒక కుటుంబ పార్టీ అని, రాబర్ట్ వాద్రా ప్రకటన కొత్తది కాదని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల సమావేశం






**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అదికారులతో బుధవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో సాంబారి చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్, ఆర్.డబుల్యూ ఎ.ఇ అఖిల్, మల్లేష్, ఎ.ఇ పి ఆర్ అరుణ, ఎంపిఓ రామకృష్ణ రాజు , గ్రామపంచాయతీ ప్రత్యేక అదికారులు ,పంచాయతీ కార్యదర్శులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుడాలి






- ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామకృష్ణ

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

యువత సామజిక ,సేవాకార్యక్రమలలో ముందుడాలని ఆర్మూర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూషన్ అదికారి గుడ్ల రామకృష్ణ అన్నారు. ఈసందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మ నాగేష్ అనే యువకుడు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో లో మృతి చెందగా అతని స్నేహితులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు హెల్మెట్ ధరించి ఉంటే తమ స్నేహితుడు మరణించే వాడు కాదు అని, ఈ పరిస్థితి ఇంకా ఎవరికి రాకూడదు అని యువకులలో చైతన్యం తీసుకురావడానికి బర్మ నాగేష్ స్మారక మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.

గత వారం నుండి ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 16 గ్రామాల జట్లు పాల్గొన్నాయి.

- ప్రతీ మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా హెల్మెట్ ని బహూకరించారు

ఫైనల్ మ్యాచ్ లో గోదూర్ గ్రామం మం వేములకుర్తి గ్రామం తలపడగా చివరకు గోధుర్ గ్రామం విజేత గా నిలిచింది. టోర్నమెంట్ విజేత గోదూర్ జట్టుకు నిర్మల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుడ్ల రామకృష్ణ ట్రోఫీ ని నగదు బహుమతిని అందించారు. యువతకు పలు సుచనలు అందచేశారు. టోర్నమెంట్ లో గెలిచిన నగదు బహుమతి ని గోదూర్ గ్రామ కెప్టెన్ గురుడు శ్రీకాంత్ మరియు జట్టు సభ్యులు అందరూ కలిసి వేములకుర్తి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో(ఎస్ సి కాలని) పిల్లల తాగునీటి అవసరాలకు వాటర్ ప్యూరిఫైర్ ని బర్మ నాగేష్ స్మారకర్తం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమం లో సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,నాయకులు పెంట లింబాద్రి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి, బుడుత సుదర్శన్ ,నాంపల్లి వెంకటాద్రి, తరి రామానుజం, కారం ఇంద్రయ్య, బుర్రి ముత్యం, గ్రామ యువకులు, ప్రెండ్స్ యుత్ సభ్యులు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అరె నరేందర్ , కల్లెడ నరేందర్ , అరె సురేందర్ , అన్నారపు రాకేష్ , అరె అరుణ్ , అరె సురేందర్ , గొడిసెల వెంకటేష్ , బస మహేందర్ , పట్నం నవీన్ , జాన్సన్ , నితిన్ , పెంట మహేష్ , అరె రోహిత్ వివిధ గ్రామాల జట్ల సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పర్యవేక్షణ



- బోసుప్పల్ మాజీ కార్పొరేటర్ భూక్యా

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

బోడుప్పల్ నగరపాలక సంస్థ 21 డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ వర్క్ ఇన్స్ పెక్టర్ రాజేష్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాసేపు కాలనీవాసులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎలిగొండయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణా రావు

**ఆకుల రంజిత్,కటపత్రం ప్రతినిధి**

కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలోని యామాపూర్ సహకారసంఘం అధ్వర్యంలో ఎర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రంను యామపుర్ సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న,




కోనుగోలు కేంద్ర ప్రారంభం చేస్తున్న నాయకులు

ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు ,స్దానిక నాయకుల తొ కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన సుచించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పైనాపిల్ జీర్ణ క్రియకు మేలు

**గజెల్లి రాజేంద్ర ప్రసాద్, కోరుట్ల**



పైనాపిల్‌ను తింటే ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో ప్రాక్టీస్ చేస్తున్న కార్డియాలజిస్ట్ డాక్టర్ నయన్ కిషోరి బట్నాగర్ కరపత్రం తో ఫోన్ లో విషయం చెబుతూ పైనాపిల్‌లో పొటాషియం, సోడియం అధికంగా ఉంటాయని వివరించారు. డైట్ అండ్ న్యూట్రీషిన్ సబ్జెక్ట్ లో మాట్లాడుతూ పైనాపిల్‌లో ఉండే విటమిన్ సి మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్‌కు కారణమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది అని చెప్పారు.

**పైనాపిల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుందన్నారు.**

పైనాపిల్ జ్యూస్ పచ్చకామెర్లు, కాలేయ వ్యాధులను నివారిస్తుంది. ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది అని చెబుతూ మండుతున్న ఎండల్లో పైనాపిల్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని తెలియజేసారు.

# నేటి నుంచి నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తి

## తొలిసారి ఇతర రాష్ట్రాల్లో సింగరేణి తవ్వకాలు.

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

సింగరేణి సంస్థ 13 దశాబ్దాల చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతోంది. ఎన్నో ఏళ్లుగా ఈ సంస్థ ఎదురుచూసిన ఒడిశా రాష్ట్రం నైనీ ప్రాంతంలో కొత్త గనిలో బొగ్గు తవ్వకాలను బుధవారం ప్రారంభిస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వర్చువల్‌గా నైనీని ప్రారంభించనున్నారని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ 'ఈనాడు'కు తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణకే పరిమితమైన సింగరేణి ఇప్పుడు నైనీ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని చరిత్రాత్మక ఘట్టంగా ఆయన పేర్కొన్నారు. ఈ గనిని 2016 మే నెలలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ల సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు



తవ్వి తీయటానికి అవకాశం ఉంది. ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి కోటి టన్నుల చొప్పున రాబోయే 38 సంవత్సరాల పాటు ఈ గని నుంచి బొగ్గు తవ్వి తీయనున్నారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఉపరితల గనుల కన్నా ఇదే అతి పెద్దదవుతుంది. తెలంగాణలో ప్రస్తుతం ఉపరితల గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల మట్టి తొలగిస్తుండగా నైనీలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర టన్నులు మట్టి తీస్తే సరిపోతుంది. ఈ గని సింగరేణికి లాభదాయకమైందని అధికారులు భావిస్తున్నారు. మేలైన జీ-10 రకం బొగ్గు లభిస్తుందని అంచనా. బొగ్గు తవ్వకానికి, రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్టలను అప్పగించారు. అక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ అనే ప్రాంతంలోని రైల్వేయార్డుకు రవాణా చేసి, అక్కడి నుంచి వినియోగదారులకు పంపనున్నారు. ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2,255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1,935 ఎకరాలు అటవీ, 320 ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.

# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల ఇబ్రహింపట్నం మండలం డబ్బా గ్రామంలో బుధవారం ఇబ్రహింపట్నం పశుసంవర్ధక శాఖ అదికారులు గ్రామంలో ని పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి శైలజ, అసిస్టెంట్ అధికారి సుజాత ,సిబ్బంది తేజ, కాంగ్రెస్ యువ నాయకులు దేశెట్టి జీవన్ తదితరులు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న అధికారులు

# ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**
**- రామగుండం పోలీస్ కమీషనరేట్ లో మెగా హెల్త్ క్యాంప్..**






**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమీషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షూగర్, ఈసిజీ, 2డిఇకో, సిఎఫ్టి, కంటి, దంతలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలి అనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలియజేశారు. సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగా చేయడంతో పాటు రోజు వారి జీవితంలో ఆహారపు అలవాట్లలో మార్పు అవరసమని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన రేని కరీంనగర్, కేర్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ కరీంనగర్, మాక్స్ విషన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తోపాటు ఎసిపిలు, ఆర్ఐ లు, ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్.ఎస్.ఐలు ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది, రెనీ హాస్పిటల్ - కరీంనగర్ డాక్టర్ రవి కుమార్ - సీటీవీఎస్ సర్జన్, డాక్టర్ లతీష్ రెడ్డి - క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె.సునీల్ కుమార్ - సైకియాట్రిస్ట్, డాక్టర్ థరోన్ అత్యవసర వైద్యుడు, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీసీపీర్, కేర్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ ముఖేష్ - కార్డియాలజిస్ట్, డాక్టర్ రమేష్ - న్యూరాలజిస్ట్, డాక్టర్ మధు - ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ ఫరూక్ - జనరల్ ఫిజిషియన్, డాక్టర్ ఫరియా - గైనకాలజిస్ట్, మిస్టర్ లక్ష్మణ్ - సీపీఆర్ స్పెషలిస్ట్, మిస్టర్ కిరణ్ - హెచ్ఓడీ, కేర్ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ - గోదావరిఖని డాక్టర్ శ్రీకాంత్ - డెంటల్ స్పెషలిస్ట్, మాక్స్ విజన్ - వరంగల్డా క్టర్ నవీన్ - ఆప్తాల్మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 20000/- ఇరువై వేలు 50 కిలోల బియ్యం అందజేసి ఔదార్యం సాటుకున్న అమ్మ ఫౌండేషన్



**కరపత్రం ప్రతినిధి వీణవంక ఏప్రిల్ 16**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యక్షగాన కళాకారుడు కర్రె నర్సయ్య గత తొమ్మిది రోజుల క్రితం మరణించినాడు అట్టి విషయాన్ని గమనించిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు సోషల్ మీడియా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా దాతల సహాయం కోరగా స్పందించిన దాతలు 20000/-వేల రూపాయల వరకు ఫోన్ పే మరియు గూగుల్ పే ద్వారా ఆర్థిక సహకారం అందించినారు. 20,000/- వేల రూపాయలు మరియు అమ్మ ఫౌండేషన్ వారు 50 కిలోల బియ్యం ఈరోజు మృతుడి కుటుంబానికి వారి కుమారులు కర్రె శ్రీనివాస్, కర్రె శ్రీకాంత్ లకు అందజేసి ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము ప్రింట్ & ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా ద్వారా ఎప్పుడు సహాయం కోరిన స్పందించి ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి మేము చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, సలహాదారుడు లోకిని శ్రీనివాస్ ,సభ్యులు కెమెరామెన్ గంథం సుమన్, దూలం సురేష్ గౌడ్ ,కర్రె సతీష్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్లో ఇద్దరు నక్సలైట్స్ మృతి



**ఛత్తీస్గఢ్, కరపత్రం ప్రత్యేక ప్రతినిధి ,ఏప్రిల్ 16:**
ఛత్తీస్గఢ్ లో మావోయిస్టులకు భద్రతా దళాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మావోయిస్టు అగ్రనేతలు ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కొండగావ్-నారాయణ్పూర్ సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో మంగళవారం సాయంత్రం కొండగావ్ చెందిన రిజర్వ్ గార్డ్, పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్రాజ్ తెలిపారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో రెండు మృతదేహాలు, ఏకే-47 తుపాకీని బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మృతులు మావోయిస్టుల కమాండర్, తూర్పు బస్తర్ డివిజన్ సభ్యుడు హల్దార్, ఏరియా కమిటీ సభ్యుడు రమేగా గుర్తించినట్లు చెప్పారు. హల్దార్, రమే తలలపై రూ.8 లక్షలు, రూ.5 లక్షల రివార్డు ఉన్నటు తెలిపారు.

## శ్రీ భూనీల సమేత మానేటి రంగనాయక బ్రహ్మోత్సవాల్లో తెప్పోత్సవం



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
నీరుకుల్లా వేగురుపల్లి గ్రామాల మధ్యలో మానేటి నది తీరాన వెలిసిన శ్రీ మానేటి రంగనాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో పదవరోజు పురస్కరించుకొని తెప్పోత్సవం జరిగింది. ఉదయం స్థాపిత దేవతారాధన, నిత్యాహవనం బలిహరణం, రాత్రి కూడా నిత్యావనం బలిహరణం జరిగాయి. ఈ తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విజయవాడ ఇంద్రకీలాద్రిలోని కృష్ణానదిలో అమ్మవారికి, భద్రాచలంలో గోదావరి నదిలో రాముడికి, బాసరలో సరస్వతీ దేవికి తెప్పోత్సవం లాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కని విని ఎరుగని రీతిలో మానేటి నది జలాల్లో ఈ తెప్పోత్సవం జరిగింది. ఈ తెప్పోత్సవంలో హంస వాహనం పై శ్రీదేవి భూదేవి సహితుడై స్వామి వారు మానేటి నది జలాల్లో విహరించారు. తెప్పోత్సవంలో వేణు మాధవాచార్యులు , ఆలయ అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజ్ కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు. భజన మండలి ఆధ్వర్యంలో భక్తుల భజన కార్యక్రమం జరిగింది. ఈ బ్రహ్మోత్సవాల్లో ఆలయ ఆస్థాన పురోహితులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు, గోవర్ధనగిరి రాజ్ కుమార్ ఆచార్యులు, వేణుమాధవాచార్యులు, గోవర్ధనగిరి మనోజ్, ఆలయ ఈవో శంకర్, క్లర్కు ప్రవీణ్, ముద్దసాని పెరుమారెడ్డి, సత్యనారాయణ రెడ్డి,నీరుకుల్లా మాజీ సర్పంచ్ విజేందర్, మాజీ ఉపసర్పంచ్ అడ్డగుంట రవీందర్ , ఆలయ కమిటీ సత్యనారాయణ, ధర్మారెడ్డి మహేందర్ రెడ్డి, దామోదర్, గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది . గురువారం రథోత్సవం, మధ్యాహ్నం చక్రస్నానం కు ఏర్పాట్లు తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామికి, అన్నవరం లో సత్యనారాయణ స్వామికి ఏ విధంగా ఏర్పాట్లు జరుగుతాయో ఇక్కడ కూడా అలాంటి ఏర్పాట్లే ఆలయ కమిటీ చేపించడం జరిగింది. పెరమాండ్లు, అయ్యావార్ల చక్రస్నానాలు అయిపోయిన తర్వాత భక్తుల కూడా చక్రస్నానానికి అవకాశం కల్పించడం జరిగింది. నాగవల్లి ,ఏకాంత సేవ జరుగుతుందని , నాగవల్లి ఏకాంత సేవలతో ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ అర్చకులు గోవర్ధనగిరి మనోహరాచార్యులు మరియు గోవర్ధనగిరి రాజకుమార్ ఆచార్య తెలిపారు. స్వామివారి దర్శనం చేసుకోవడానికి విచ్చేసిన వారందరికీ కూడా అన్నదానం కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో వేసవికాలంలో బ్యాంకు, హాస్పిటల్, ఇతర పనుల రీత్యా మండల కేంద్రానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల ప్రజల దాహార్తి తీర్చడానికి స్థానిక ఎస్ బి ఐ బ్యాంక్ ఆవరణలో చలివేంద్రం, అంబలి, మజ్జిగ, పంపిణీ కేంద్రాన్ని బుదవారం కమాన్ పూర్ లో ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ బి. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క చలి వేంద్రానికి ఫ్రిడ్జ్ ను తాటికొండ సుదర్శనం జ్ఞాపకార్థం వారి కుటుంభ సభ్యులు అందజేశారు. ప్రతి నిత్యం చలివేంద్రం లో మధ్యాహ్నం అంబలి పంపిణి చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపకులు జంగపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంగపెల్లి సతీష్, బిజెపి సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, జంగపల్లి అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగు సత్యనారాయణ,అనవేన లక్ష్మీరాజం , ఛత్రపతి యువసేన నాయకులు మల్యాల శేఖర్, కొత్తపల్లి సతీష్, గోపు పర్వతాలు, సంతోష్ , చందు ,రాజు, తదితరులు , అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లోని ఈడి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి






**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి ఏప్రిల్ 16**

**- సీనియర్ కాంగ్రెస్ నేత విహెచ్ తో కలిసి పాల్గొన్న టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**
కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా హైదరాబాద్ లోని ఈడి కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ఆద్వర్యంలో బుధవారం చేపట్టిన నిరసన దీక్షలో టిజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత విహెచ్ హనుమంతరావు తో కలిసి, నిర్మలా జగ్గారెడ్డి ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఈడీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులను పెడుతూ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. వారిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నాదని విమర్శించారు. ఇప్పటికైనా సోనియాగాంధీ, రాహుల్ గాంధీ లపై పెట్టిన అక్రమ కేసుల ఎత్తివేయాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపడతామని నిర్మలా జగ్గారెడ్డి హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ కవిత నివాసానికి బంజారా ధర్మ గురువు దేవి భక్తి శేఖర్ గారు (పౌరాదేవి)



ఈరోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవిత గారు మహారాజ్ గారిని ముఖ్య అతిథిగా వారి నివాసంలో బంజారా సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం మహారాజ్ గారి సుభాహస్తములచే మహా భోగ్ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు, సేవాలాల్ ధర్మ ప్రచారక్ ప్రేమ్ మహారాజ్,మాజీ ఎంపీ కవిత,మాజీ ఎమ్మెల్యే చంద్రవతి, హరిప్రియ నాయక్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు,వాల్య నాయక్, రాంబల్ నాయక్, రామచంద్ర నాయక్, రూప్ సింగ్, పలువురు బంజారా మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.